# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

గురువారం 25 జూలై 2024

పేజీలు : 11


## కంపెనీ వాహనాలు వెళ్తే రోడ్డు ఇలా ఛిద్రం కాదా



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 24 ): పరిశ్రమ అవసరాల కోసం నిత్యం వాహనాలు అధిక లోడుతో వచ్చి పోతుంటే మట్టి కాస్తా బురుద మయంగా మారుతుంది. ఇదే దారిలో ఆయా గ్రామాలకు వెళ్ళాల్సిన విద్యా ర్థులు కాలి నడకన వెళ్తున్న రోడ్డు బుర దగా మారి ఇబ్బందులు పడుతు న్నారు. లక్షల రూపాయలు సంపదని ద్యే యంగా పెట్టుకున్న పరిశ్రమ సరి యైన మార్గాన్ని నిర్మించకపోవడం గహనార్హం

మిగతా 2లో

## గ్రామాల్లో ఇంటింటి సర్వేతో పిల్లల్లో అంగవైకల్యాన్ని గుర్తించాలి





- అంగవైకల్య రహిత సమాజ స్థాపనలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 24): గ్రామాల్లో ఇంటింటి సర్వేతో పిల్లల్లో అంగవైకల్యాన్ని గుర్తించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. బుధవారం బొంరాస్‌పేట్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి శారీరక వైకల్యంపై చేపట్టాల్సిన సర్వేపై ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఎంఎల్‌హెచ్‌పీ, సూపర్‌వైజర్‌లకు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ

మిగతా 3లో

## అక్రమార్కులకు అండగా నిలిచిన పెద్దేముల్ తహసీల్దార్ కిషన్...

- అక్రమ రోడ్డును తొలగించడానికి ససేమిరా అంటున్న సారు
- అవసరం అయితే కలెక్టర్‌కి సమాధానం చెపుతాను కాని రోడ్డును మాత్రం తొలగించనంటు బుకాయింపు
- ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తవ్వినా పట్టించుకోని మైన్స్ అధికారులు



పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూలై 24)ఃపెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామ శివారులో కొందరు రియల్ వ్యాపారులు వారి స్వార్ధ ప్రయోజనాలకోసం ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 178 లోనుంచి తాము కొనుగోలు చేసిన పట్టా భూమి వరకు ఎలాంటి అను మతులు లేకుండా పట్టపగలు ప్రభుత్వ భూమి లోనుంచి మట్టిని తవ్వి, దర్జాగా రోడ్డును వేసుకు న్నారు. ఈ విషయమై సూర్య దినపత్రికలో పలుమార్లు కథ నాలు ప్రచురి తమ య్యాయి. ఈ కథనాలకు స్పందించిన పెద్దేముల్ తహసీల్దార్ కిషన్ తన సిబ్బంది తో కలిసి జేసీబీ తో అక్కడికి వెళ్లారు.

మిగతా 3లో

## మండలంలో పలువురు ఉద్యోగులు, అధికారుల బదిలీలు



బదిలీల వివరాల తెలుపుతున్న ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 24): ఆమనగల్లు మండలంలో పనిచేస్తున్న వివిధ శాఖలకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగులు బదిలీ అయినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మండల పంచాయతి అధికారిణిగా పనిచేస్తున్న ఉమారాణి బదిలీపై మంచాల్ మండలానికి వెళ్ళగా ఆమె స్ధానంలో అబ్దుల్లాపూర్ మండలం నుండి జి. వినోద ఆమనగల్లుకు వస్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. అదేవిధంగా టైపిస్ట్ ఎ. రాకేష్ కందుకూరు మండలానికి బదిలీ కాగా ఆయన స్ధానంలో

మిగతా 2లో

## పేరుకే స్క్రాప్ దుకాణాలు.. యేటా లక్షల్లో టర్నోవర్..!

- ఆమనగల్లు పట్టణంలో విచ్చలవిడిగా స్క్రాప్ కొనుగోలు దుకాణాలు
- కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలకు పైసా పన్ను చెల్లించకుండానే యేటా లక్షల రూపాయల వ్యాపారాలంట..!
- పాత సామాను ముసుగులో లక్షల రూపాయల జీరో దందా కొనసాగుతున్నా అతీగతిలేని అధికారులు
- సంబంధితశాఖ అధికారులు స్పందించి జీరో దందాను అరికట్టేలా చర్యలు చేపట్టాలంటున్న స్థానికులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 24): కిరాణాషాపుల్లో నిత్యావసరాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేసే ప్రజలు, విక్రయాలు జరిపే వర్తక, వ్యాపారస్తులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జీఎస్టీ రూపంలో పన్నులు చెల్లిస్తున్న నేటి తరుణంలో పాత ఇనుప సామాను ముసుగులో ప్రభుత్వానికి ఒక్కపైసా కూడ పన్ను చెల్లించకుండానే జీరో దందా నిర్వహస్తూ కొందరు స్క్రాప్ దుకాణదారులు యేటా లక్షల రూపాయలు వెను కేసుకుంటున్నట్లు స్ధానికులు చర్చించుకుంటున్నారు. ప్రధానంగా ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఒకటి రెండు అనుమతి పొందిన దుకాణాలు మినహా చాలచోట్ల విచ్చలవిడిగా వెలిసిన ఈ దుకాణాలలో పాత ఇనుపసామానుతో పాటు ఖాళీ సీసాలు, పేపర్ ఇతర చెడి పోయిన ప్లాస్టిక్, ఇనుము, ఫైబర్ వస్తువులను నామమాత్రపు ధంలకు కొనుగోలు చేస్తూ వారానికోమారు లారీలు, డిసిఎంల ద్వారా హైద్రాబాద్‌కు తరలించి హోల్‌సెల్‌గా ఎక్కువ ధరలకు విక్రయిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నట్లు గుసగుసలు వినిపి స్తున్నాయి. ఇటీవల మండలంలోని కొన్ని షాపుల నిర్వాహకులు ఒక వాహనం స్క్రాప్‌లోడ్‌ను తరలించి లక్షల రూపాయలు ఆర్జిం చినట్లు విశ్వసణీయ సమాచారం. కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు ఎలాంటి పన్నులు చెల్లించకుండానే, ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతి పొందకుండానే పాత ఇనుప సామాను ముసుగులో కొనసాగుతున్న చీకటి దందాను అరికట్టాల్సిన సంబంధితశాఖల అధికారుల తనిఖీలు మచ్చుకైనా కానరావడం లేదని స్ధానికులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ అనుమతి లేకుండ కొనసాగుతున్న స్క్రాప్ దుకాణాలను మూసివేయించేలా చర్యలు చేపట్టాలని ఆమనగల్లు మండల ప్రజలు కోరుతున్నారు.

# కడ్తాల్, మాడ్గుల మండలాల్లో ఎక్సైజ్ అధికారుల దాడులు

- 13లీటర్ల నాటుసారా, ఒక బైక్ సీజ్, ఇద్దరు మహిళలు, మరో వ్యక్తి అరెస్ట్‌తో పాటు ముగ్గురి బైండోవర్
- వివరాలు వెల్లడించిన ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్





కడ్తాల్ /మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 24): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో బుధవారం నిర్వహించిన దాడుల్లో 13లీటర్ల నాటుసారాను , ఒక బైక్‌ను సీజ్ చేసి ఇద్దరు మహళలు, ఒక వ్యక్తిని అరెస్ట్‌చేసి మూడు కేసులు నమోదు చేసినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయం వెనుక నాటుసారా విక్రయాలు జరుపుతున్నట్లు అందిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించగా కడ్తాల్ మండలం మైసిగండికి చెందిన రామావత్ సోనాతో పాటు గడ్డమీదితాండకు చెందిన ఇస్లావత్ ధోళిల వద్ద 8లీటర్ల నాటుసారాను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మాడ్గుల మండల పరిధిలోని చారగొండ- రామదుగ్యాల రహదారిలో సోదాలు నిర్వహించగా చారగొండ మండలం అగ్రమారం తాండకు చెందిన నేనావత్ రఘు అనే వ్యక్తి ఏపి10బిజి 6413 నంబర్ గల హోండా షైన్ ద్విచక్ర వాహనంలో 5లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా అతన్ని అధుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని సి.ఐ బద్యానాయక్ తెలిపారు. అదే విధంగా ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కడ్తాల్ మండల తహసీల్దార్ వద్ద ఇద్దరిని, తలకొండపల్లి మండల తహసీల్దార్ ఒకరిని బైండోవర్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్.ఐలు అరుణ్‌కుమార్, క్రిష్ణప్రసాద్, స్వప్న, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుళ్ళు దశరథ్, బాబు, శ్రీజ,ప్రవీణ్, లోక్యానాయక్ తదితరులు పాల్గొన్నట్లు సి.ఐ బద్యానాథ్ చౌహాన్ వివరించారు.

# నేటి యువతరానికి కల్వకుంట్ల తారక రామారావు ఆదర్శం

★మాజీ రాష్ట్ర వర్కింగ్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ★గత పది సంవత్సరాలలో తెలంగాణకు ఎన్నో పరిశ్రమలు






బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 24): నేటి యువతరానికి కల్వకుంట్ల తారక రామారావు ఆదర్శమని మీర్పేట్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుక పురస్కరించుకొని బాలాపూర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు బిస్కెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా కామేష్ రెడ్డి మాట్లాడుతూ.... గత పది సంవత్సరాలలో ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చి ఐటి పరిశ్రమలతో హైదరాబాదు నగరాన్ని ఎంతో అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లేలా చేసిన విజనరీ కల్వకుంట్ల తారక రామారావు అని కొనియాడారు. వారు ఎల్లప్పుడూ సంతోషంగా ఆయురారోగ్యంతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో నవ శకానికి నాంది పలికిన నాయకుడు నవ తరానికి నడక నేర్పిన నాయకుడు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, కార్పొరేటర్లు కాంటెస్ట్ కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

- అసెంబ్లీ సమావేశాలలో రేషన్ కార్డ్ గురించి స్పష్టమైన హామీ ఇవ్వాలి
- బిజెపి జిల్లా కార్యదర్శి బొక్క నర్సింహారెడ్డి
- కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్
- బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



యాచారం మేజర్ న్యూస్ (జులై 24): నిరుపేదలకు రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, కిసాన్ మొర్చ రాష్ట్ర కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో యాచారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తాసిల్దార్ అయ్యప్పకు వినతి పత్రం అందజేశారు. బిజెపి నేతలు మాట్లాడుతూ.. గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం అసెంబ్లీ సమావేశాల్లో రేషన్ కార్డుల ప్రస్తావన తీసుకొచ్చి , రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేదలు జీవనం కొనసాగించడనికి రేషన్ అవసరమని అన్నారు. గత ప్రభుత్వం లాగే మాటలు చెప్పొద్దని, నేతలు విమర్శించారు. రేషన్ కార్డు ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని గుర్తు చేశారు. రేషన్ కార్డులు ఇచ్చేవరకు బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగని యాదయ్య, గొల్లపల్లి జంగయ్య గౌడ్, పురుషోత్తం, గోగికార్ రమేష్, పుప్పాల శాంతి కుమార్, శ్రీనాథ్ గౌడ్, రాయి కంటి విజయ్ కుమార్ ,బూర యాదయ్య ,పగుడాల శ్రీశైలం ,నడికుడి కృష్ణ ,పత్తి రాజు ,నారిమల రమేష్ ,దేవరకొండ ఈశ్వర్, విషంశెట్టి సంతోష్ గుప్తా, పల్లపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలువురు ఉద్యోగులు, అధికారుల బదిలీలు

**మొదటిపేజీ తరువాయి...** మాడ్గుల మండలం నుండి బి. గోపాల్ ఆమనగల్లుకు వస్తున్నట్లు, సూపరింటెండెంట్ ఎం. రమేష్ బదిలీపై రంగారెడ్డి జిల్లాపరిషత్‌కు వెళ్ళగా ఆయన స్థానంలో ఇబ్రహీంపట్నం మండలం నుండి కె. క్రాంతికిరణ్ వస్తున్నట్లు ఆమె వివరించారు. అదేవిధంగా ఆమనగల్లు మండల పంచాయతిరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఏఇగా ఉన్న కృష్ణయ్య మాడ్గుల మండలానికి బదిలీపై వెళ్తున్నట్లు ఎంపిడిఓ తెలిపారు. వీరితో పాటు వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శుల బదిలీలు జరిగినట్లు వివరించారు. అదేవిధంగా మండలపరిషత్‌లో పనిచేస్తున్న సబార్డినెట్ ఉద్యోగులు నర్సింహ్మా చంపాపేట్ హైస్కూల్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో మాడ్గుల మండలం ఇర్విన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి కాశీంబేగం ఆమనగల్లుకు వస్తున్నట్లు, అదేవిధంగా మరో సబార్డినేట్ ఖలీమ్ మహేశ్వరం మండల పరిషత్‌కు బదిలీపై వెళ్తుండగా ఆయన స్థానంలో తలకొండపల్లి మండల పరిషత్ నుండి రమేష్ ఆమనగల్లుకు వస్తున్నట్లు ఎంపిడిఓ కుసుమమాధూరి తెలిపారు. ఈ మేరకు బుధవారం బదిలీపై వెళ్తున్నవారితో పాటు వారి స్థానంలో ఆమనగల్లుకు వస్తున్న అధికారులు, ఉద్యోగుల వివరాలను ఎంపిడిఓ వివరించారు.

## కంపెనీ వాహనాలు వెళ్తే రోడ్డు ఇలా ఛిద్రం కాదా

**మొదటిపేజీ తరువాయి...** ఈ దారి కొందుర్గు మండల పరిధిలోని చిన్నఎల్కిచర్ల గ్రామానికి వెళ్ళె దారిలో పుష్ప ఫుడ్ కంపెనీ వద్ద మరింత బురదమయంగా మారింది. పాఠశాల సమయంలో బస్సులేకపోవడంతో విద్యార్థులు పరిస్థితిని గమనించి సరియైన రోడ్డును నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లెకుంటే కంపెనీ ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 24) :చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్నం అవినాష్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమల్ల ఆంజనేయులు, మండలపార్టీ అధ్యక్షుడు గూడూరు నర్సింగ్ రావు. మాజీ మార్కెట్ చైర్మెన్ సిమ్మయ్య, ముక్రమ్ ఖాన్ ,రామచంద్రయ్య, ఇమ్రాన్, మహేందర్ రెడ్డి, శేఖర్. నరేష్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ రాజ్ ఏఈ సూర్య వంశీ బాధ్యతలు స్వీకరణ

**ఇబ్రహీంపట్నంకు బదిలీపై వెళ్లిన మహమ్మద్ ఉస్మాన్ ఎంపీడీవో నరేందర్ రెడ్డి**



యాచారం మేజర్ న్యూస్ (జులై 24): నూతనంగా యాచారం పంచాయతీ రాజ్ ఏ ఈ గా సూర్య వంశి బాధ్యతలు స్వీకరించారు. ఈయన మాడుగుల మండలం నుండి బదిలీపై వచ్చారు. యాచారం పంచాయతీరాజ్ ఏఈ మహమ్మద్ ఉస్మాన్ బదిలీపై ఇబ్రహీంపట్నంకు వెళ్లారు. బుధవారం యాచారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి, ఎంపీడీవో నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మైనర్ పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

**శంకర్‌పల్లి సిఐ హబీబుల్లా ఖాన్**

శంకరపల్లి మేజర్ న్యూస్( జూలై 24) మైనర్ పిల్లలను ఎవరైనా సరే పనిలో చేర్పించుకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని శంకర్పల్లి సిఐ హబీబుల్లా ఖాన్ అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలో ముస్కాన్ ఆపరేషన్ లో భాగంగా దుకాణాలను తనిఖీ చేశారు. పలు దుకాణాల్లో పనిచేస్తున్న ఐదుగురు మైనర్ పిల్లలను గుర్తించి, వారికి కౌన్సిలింగ్ నిర్వహించి తల్లిదండ్రులకు అప్పగించారు. మైనర్ పిల్లలను పనిలో పెట్టుకున్న దుకాణదారులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా సరే మైనర్ పిల్లలతో పని చేయించుకుంటే వారిపై కేసులు తప్పవని హెచ్చరించారు.

# గ్రామాల్లో ఇంటింటి సర్వేతో పిల్లల్లో అంగవైకల్యాన్ని గుర్తించాలి



బొంరాస్‌పేట్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**మొదటిపేజీ తరువాయి...** గ్రామాల్లో శారీరక వైకల్యంపై ఇంటింటి సర్వే చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో పిల్లలను క్షుణ్ణంగా పరిశీలించి వైకల్యాలను గుర్తించాలన్నారు. ఆరు సంవత్సరాలోజిలపు ఉన్న పిల్లల్లో వైకల్యాన్ని త్వరలో గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందిస్తే త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అంగవైకల్యంతో పాటు శారీరక, మానసిక రుగ్మతలను కూడా గుర్తించి అవసరమైన చికిత్సలను చేయించడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల్లో వైకల్యాలను గుర్తించే సిబ్బంది బాగా పని చేసినట్లయితే ఎంతో మంది పిల్లలకు మేలు జరుగుతుందన్నారు. బొంరాస్‌పేట్‌ను రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో ప్రతీ ఒక్కరు శ్రద్ధతో పని చేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ అంగవైకల్యంతో ఇబ్బంది పడే పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పేదరికంతో ఉండే కుటుంబాలకు ఇలాంటి సర్వే మూలంగా ఎంతో లబ్ధి పొందుతారని తెలిపారు. చిన్న వయసులో వ్యాధిని గుర్తించినట్లయితే శస్త్ర చికిత్సల ద్వారా వైకల్య సమస్యలను తీర్చివచ్చునని తెలిపారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్‌లు సర్వే నిర్వాహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన వసతులపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. తాగునీరు, మూత్రశాలలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్, ఫర్నిచర్‌కు సంబంధించిన సమస్యలను సైతం పరిష్కరిసాతమని కలెక్టర్ తెలిపారు. బొంరాస్‌పేట్, తుంకిమెట్ల, నాందర్‌పూర్ ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతు పనులు, మూత్ర శాలల నిర్మాణం, తాగునీరు లాంటి సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం రైతు వేదిక ముందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, జిల్లా వైద్యాధికారి పల్వాన్‌కుమార్, డీఐవో బుచ్చిబాబు, వైద్యులు రవీంద్రయాదవ్, శివరాజ్, హేమంత్, ఎంపీడీవో వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై తహసిల్దార్‌కు వినతి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జులై 24)ః వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు చెరుకుల రాజు గౌడ్, ఆధ్వర్యంలో దివ్యాంగుల పట్ల కించపరిచే విధంగా మాట్లాడిన ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వై వెంకటేష్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్మిత ప్రజాక్షేత్రంలో ఉండి ప్రత్యేక అవసరాలు గల వారిపట్ల ఇలా మాట్లాడడం నిజంగా శోచనీయం ఆమె కచ్చితంగా సారీ చెప్పవలసిందే అని అన్నారు. ఒక మూర్ఖురాలు అనాలోచితంగా, అసంబద్ధంగా మాట్లాడిన మాట్లు వెనక్కి తీసుకోవాలి దివ్యాంగుల శక్తి సామర్థ్యాల పట్ల అమర్యాదగా మాట్లాడిన మాటలు స్మిత సబర్వాల్ దిగజారుడు మానసిక స్థితిని తెలియజేస్తుందన్నారు. ఈ అంశం పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి స్మిత సబర్వాల్ వివరణ కోరి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేందర్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు జరినమ్మ మండల కోఆర్డినేటర్ శివకుమార్, రాములు, రవి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# పీర్జాదిగూడలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 24)ః
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, పింగలి జోగిరెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, కిరణ్, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ బర్త్డే వేడుకలు

- పాల్గొన్న మాజీ ఎంపీపీ మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



వేడుకల్లో పాల్గొన్న స్థానిక నాయకులు

పూడూరు మేజర్ న్యూస్ (జులై 24)ః నిత్యం ప్రజా సేవలో ఉంటూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్ కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మాజీ ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా మండల పరిధిలోని గంగుపల్లిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర యువతకు కేటీఆర్ ఒక మార్గం చూపించే నాయకుడు అని కొనియాడారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుచ్చన్న, సీనియర్ నాయకులు వెంకటయ్య, లక్కం సత్యనారాయణ, కరీం, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ వింగ్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ మహబూబ్ అలీ, రవి, బాలయ్య, అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులకు అండగా నిలిచిన పెద్దేముల్ తహ సీల్దార్ కిషన్

**మొదటిపేజీ తరువాయి..** కానీ అక్రమంగా వేసిన రోడ్డును మాత్రం తొలగించలేకపోయారు. ఇక ఇంత జరుగుతున్న మైన్స్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చుడలేదు. ఇంతకు ఆ శాఖ అధికారులు ఉన్నారా లేరా అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఇదిలా ఉండగా ఈరోడ్డు విషయమై తహశీల్దార్ కిషన్ ను వివరణ అడుగగా..... రోడ్డును తొలగించనని, అవసరం అయితే కలెక్టర్ కు కూడా సమాధానం చెప్పుకుంటాను అని నిర్లక్ష్యంగా సమాధానం చెపుతున్నారు. దీన్ని బట్టి పెద్దేముల్ తహశీల్దార్ అక్రమార్కులతో ఏదైనా ఒప్పందం కుదుర్చుకున్నాడా...? అన్న అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ రోడ్డును తొలగించి, అక్రమంగా రోడ్డును వేసిన వ్యక్తులపై, వారికి సహకరించిన వారిపై కఠిన చేర్యలను తీసుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

# పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 24): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు పాత కొడంగల్‌లో బుధవారం నిర్వహించిన గ్రామ దేవత నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, కౌన్సిలర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. పోచమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్‌ను పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగప్ప, ఆలయ పురోహితులు, నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

- అఖిలభారత బంజారా సేవా సంఘం తాలూకా అధ్యక్షుడు రాహుల్ నాయక్



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న రాహుల్ నాయక్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 24)ఃపేద విద్యార్థుల విద్యాభివృద్ధికై కృషి చేస్తామని అఖిలభారత బంజారా సేవా సంఘం పరిగి తాలూకా అధ్యక్షుడు రాహుల్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండలం పరిధిలోని హన్మ్య నాయక్ తండాలో ప్రధానోపాధ్యాయుడు దేవుల సమక్షంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, కలర్ పెన్, కిట్టును విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా రాహుల్ నాయక్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం రాహుల్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ రాంచందర్, అంగన్వాడీ టీచర్ అనురాధ, స్థానిక నాయకులు నర్సింగ్ నాయక్, రవి, రాము, రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన యాదయ్య

బషీరాబాద్, మేజర్ న్యూస్ (జూలై24):బషీరాబాద్ ఇంచార్జ్ ఎంపిడిఓగా యాదయ్య బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. యాదయ్య యాలాల ఎంపిడిఓగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు బషీరాబాద్ ఇంచార్జ్ ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు.



# వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో కీర్తించబడతారు

## ★పదోన్నతిపై వెళ్తున్న మాడ్గుల ఎంపిపిఎస్ ఉపాధ్యాయినీల వీడ్కోలు కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంఇఓ సర్దార్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 24): వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో కీర్తించబడతారని మాడ్గుల మండల ఇంచార్జ్ విద్యాధికారి సర్దార్‌నాయక్ అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత 12యేండ్ల కాలంగా ఉపాధ్యాయురాళ్ళుగా పనిచేసి పదోన్నతిపై నిర్ధవెల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు వెళ్తున్న నిర్మల, జిల్లాపరిషత్ మాడ్గులకు వెళ్తున్న అక్సాకార్లిన్‌లకు బుధవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకిరాం, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ఎంఇఓ సర్దార్‌నాయక్, టిజియూటిఎఫ్ మండల అధ్యక్షులు ఎం. దేవయ్య, కొల్కులపల్లి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు అన్నెపాక రామలింగం, మాడ్గుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈసందర్భంగా పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయినీలు నిర్మల, అక్సాకార్లీన్‌లను పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఎంఇఓ సర్దార్‌నాయక్ జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 12యేండ్ల కాలంగా ఉపాధ్యాయినీలు నిర్మల, అక్సాకార్లీన్‌లు మాడ్గుల ఎంపిపిఎస్‌లో విద్యాభివృద్ధికి విశిష్ట సేవలందించి స్థానికుల ప్రశంసలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో టిజియూటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మధుసూధనాచారి, జిల్లా కార్యదర్శి నాగేంద్రం, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, వసంతకుమారి, సీఆర్‌పిలు, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్‌లు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోటో ఎక్స్‌పో వాల్ పేపర్ ఆవిష్కరణ



మణికొండ, మేజర్ న్యూస్(జులై 24)ః మణికొండ మున్సిపల్‌లని ఈ నెల 26,27,28 తేదిల్లో హైదరాబాద్ లో జరిగే ఫోటో ఎక్స్‌పో వాల్ పేపర్‌ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటోగ్రాపర్లు, విడియో గ్రాఫర్లు నూతనంగా వచ్చే మెలుకువలను తెలుసుకొవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మనికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, ప్రసిడెంట్ ఎమ్.రాజు, ఉపాధ్యక్షులు విజయ్‌భాస్కర్, అసోసియేషన్ సభ్యులు శ్రవణ్‌కుమార్, ఏర్పుల కుమార్ పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( జూలై 24): జాతీయ టీబి( క్షయ) నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలెర్ట్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం తుక్కుగూడ మున్సిపాటి కేంద్రంలో ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. క్షయ వ్యాధిపై అవగాహన కల్పించుటకు జిల్లాలోని వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు, వివిధ సంఘాల మహిళలకు అవగాన కార్యక్రమం నిర్వహించారు. మన దేశంలో టీబి నిర్మూలించుటలో సామూహిక భాగస్వామ్యం అవసరం ఉందన్నారు.దానికి గాను ప్రతి ఒక్కరు సహకరించి తగన చర్యలు తీసుకోవాలని, పరిశ్రమలలో కార్మికులకు టీబీ పట్ల అవగాహన కల్పించడంలో ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో టీబీ అలెర్ట్ ఇండియా ప్రతినిధులు పురుషోత్తం, ప్రేమ్‌కుమార్, వినోద్, ఎన్‌టీఈపీ జిల్లా కార్యాలయం టి.విల్సన్, డిటీపీఎం విజయ్‌కుమార్, రామకృష్ణ, మున్సిపల్ కమీషనర్ వెంకట్ రామ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 24): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదినం పురస్కరించుకుని బుధవారం కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తిక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... హైద్రాబాద్‌కు బ్రాండ్ ఇమేజ్ తెచ్చిన ఘనత కేటీఆర్‌కు దక్కుతుందన్నారు.ఆయన భవిష్యత్ తరానికి సారథని, రాబోవు కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తాంద్ర దేవేందర్, సామ ప్రకాష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ఉదయ్ ముదిరాజ్, వెంకట్‌రెడ్డి, ఎగ్గిడి గణేష్, యాదయ్య, జైపాల్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలి

## మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 24) : వన మహోత్సవంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని వృక్ష సంపదను పెంపొందించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. బుధవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 17 వ డివిజన్‌లోని వికాస్‌నగర్ కాలనీవాసులతో కలిసి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజలు భవిష్యత్తు తరాలకు వృక్ష సంపదను అందించాలంటే తప్పకుండా మొక్కలు నాటి వాటిని పరిం ్క్షిం చాలన్నారు. మన పర్యావరణ బాధ్యత మన చేతుల్లోనే ఉంటుందన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 24) ః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణగౌడ్, శర్వలింగం, అడ్డెట్ల శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, పత్తి సత్యనారాయణ, వైభవ్‌రెడ్డి, మధుకర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# పట్టణ కేంద్రంలో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

## ★పాల్గొన్న మాజీ జడ్‌పిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, బిఆర్ఎస్, జిఎస్ఆర్ యువసేన నాయకులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 24):ఆమనగల్లు బస్టాండ్ ఎదుట మాజీ జడ్‌పిటిసిలు ఉప్పల వెంకటేష్, జర్పుల దశరథ్‌నాయక్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేటిఆర్ చిత్రపటం వద్ద కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులు, ప్రజలకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మంత్రిగా కేటిఆర్ తెలంగాణలో వివిధ కంపెనీలు నెలకొల్పేందుకు అహర్నిషలు కృసిచేసినట్లు తెలిపారు. అదేవిధంగా తండ్రి కేసీఆర్ అడుగుజాడల్లో ముందుకు సాగి తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి కేటీఆర్ పాటుపడ్డారని మాజీ జడ్‌పిటిసి, మాజీ ప్రజాప్రతినిధులు కొనియాడారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గౌని లాలయ్యగౌడ్, చుక్క నిరంజన్‌గౌడ్, గుత్తిబాలస్వామి, కొమ్ము ప్రసాద్, శివ, దోనాదుల కుమార్, నిరంజన్, లండం యాదయ్య, శ్రీశైలంగౌడ్, గోపాల్‌నాయక్, కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, ముజీబుర్ రహమాన్, పద్మ నర్సింహ్మా, శంకర్, యాదయ్య, కటికెల శేఖర్‌యాదవ్, పుట్ట రాంరెడ్డి, శేఖర్ ముదిరాజ్, జంగిలి, నిరంజన్, చంద్రశేఖర్, చందు, ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తుంగ శీను, శంకర్ నాయక్, మహేష్, విఠల్, కృష్ణ, సంపత్, జంగిలి, ప్రవీణ్, శ్రీశైలం యాదవ్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో.. ఆమనగల్లు పట్టణంలో బుధవారం గోలిశ్రీనివాస్‌రెడ్డి యువసేన నాయకుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క ల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎస్ఆర్ యువసేన నాయకులు చలిచీమలసతీష్ , నాయకులు స్థానికంగా వివిధ మొక్కలు నాటి ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దోనాదుల కుమార్, కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య, సీనియర్ నాయకులు కోట పెద్ద శ్రీను, జిఎస్ఆర్ యువసేన నాయకులు శివ, సైదులు, నర్సింహ్మా, గణేష్, లడ్డు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# పనులలో నాణ్యాత ముఖ్యాం..



మణికొండ, మేజర్ న్యూస్(జులై 24)ః అభివృద్ది పనులలో నాణ్యత ఎంతో ముఖ్యం అని కౌన్సిలర్ నవీన్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని జయశంకర్ పార్కు నుండి గాంధీ పార్కు వరకు వేస్తున్న బీటి రోడ్ పనులను 8వ వార్డు కౌన్సిలర్ నవీన్ కాలనీవాసులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ పద్మారావు, నవీన్ గురుకుల, వినయ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

● మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి

● వైద్యాధికారులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 24)ః వైద్య ఆరోగ్య శాఖ జారీ చేసిన ప్రోగ్రామ్ సంబంధిత మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, అలాగే డిపార్ట్మెంట్ నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి .ర ఘునాథ స్వామి వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మల్కాజిగిరి డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం బుధవారం మల్కాజిగిరి లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్: రఘు నాథ స్వామి మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాకాలం కారణంగా సీజనల్, వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డివిజన్‌లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 25 నుంచి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మెదడు వాపు వ్యాధి నివారణకు జేఈ టీకా వేసే కార్యక్రమం మొదలవుతోందని పిహెచ్‌సి,యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు ఆశాలు తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన పిల్లలందరినీ లెక్కించి, జెఇ వ్యాక్సిన్‌ను అందించాలని ఆదేశించారు. చిన్నారులు, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం ఆయన కోరారు. సమావేశంలో డాక్టర్ : శోభ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణ కోటికి జీవనాధారం చెట్లు

● కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు



మొక్క నాటిన కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 24) : ప్రాణకోటికి జీవనధారం చెట్లు అని ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని పోచారం మున్సిపల్ 12వార్డు కౌన్సిలర్, అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌షిప్‌లో కేటిఆర్ జన్మదినం సందర్భంగా హరిప్రసాద్ రావు ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి, విరివిగా చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. మొక్కల పెంపకంతోనే వాతావరణంలో సమతుల్యత సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

● తాండూరు రూరల్ సీఐ అశోక్ ● వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీస్ కళా బృందం



మాట్లాడుతున్న ఎస్ఐ గిరి.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూలై24)ఃసైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తాండూరు రూరల్ సీఐ అశోక్ సూచించారు.బుధవారం పెద్దేముల్ పోలీసుల ఆధ్వర్యంలో గొట్లపల్లి మోడల్ స్కూల్ లో వికారాబాద్ జిల్లా పోలీస్ కళ జాత బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సైబర్ నేరాలు, డ్రగ్ అడిక్ట్స్, దుర్వినియోగం, బాల్యవివాహాలు, పారిపోవుట,100 డయల్ చేయడం ,బాల కార్మికులు, షీ టీం బృందాలు,రహదారి భద్రతా చర్యలు మరియు ట్రాఫిక్ నియమాలు పై గొట్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు పోలీస్ కళాజాత బృందం సభ్యులు పాటల రూపంలో అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ ఎస్ఐ గిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,పోలీస్ కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 24): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మేడిచెట్టు తండా పరిధిలోని బోడబండ తండాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌నాయక్, మల్లేశ్, శంకర్, జైరామ్, తుకారం, సోమ్లనాయక్, హన్మ్యనాయక్, వినోద్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

● పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 24)ఃకుల్కచర్ల మండల కేంద్రంలో పెద్ద గేటు ప్రధాన చౌరస్తా నుండి చిన్న గేటు వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండలం కేంద్రంలోని వ్యాపారస్తులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండల కేంద్రంలో రోడ్డు మరమ్మతులు ప్రారంభించి మూడు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. మండల కేంద్రానికి వివిధ పనులతో వచ్చే ప్రయాణికులకు రోడ్డు ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లేనియెడల ఈనెల 28న పెద్ద ఎత్తున వ్యాపార సముదాయ సభ్యులతో కలిసి నిరసన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, శ్రీనివాస్, బచ్చయ్య, విష్ణు, శ్రావణ్, రామచంద్రయ్య, హనుమంతు, శేఖర్ యాదవ్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న నాయకులు

దారూర్, మేజర్ న్యూస్ (జూలై 24)ః మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు మరింత శక్తితో ముందుకు సాగాలని అన్నారు.ఆయురారోగ్యాలతో కలకాలం ఆనందంగా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. ప్రజా సేవలో మరిన్ని సంవత్సరాలు కేటీఆర్ కొనసాగాలని,ఇంకా పెద్ద పదవులను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేందర్ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఘనంగా పోచమ్మ దేవతకు బోనాలు



పోచమ్మ దేవతకు బోనాలు తీసుకువెళ్తున్న మాజీ జడ్పీటీసీ జ్యోతిరాజేశ్‌రెడ్డి, మహిళలు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 24): బొంరాస్‌పేట్ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ దేవతకు బోనాలు ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో నిర్వహించే పోచమ్మ బోనాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా పురవీధుల మీదుగా వెళ్తూ ఆలయానికి చేరుకొని ప్రత్యేక నైవేధ్యాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఇళ్లలో పిండి వంటలు తయారు చేసి అమ్మవారికి నైవేధ్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ జ్యోతిరాజేశ్‌రెడ్డి ఇంటి నుంచి ప్రతీ సంవత్సరం మాదిరిగా మొదటి బోనంను తీసుకెళ్లారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అదే విధంగా బొంరాస్‌పేట్, జానకంపల్లి గ్రామాల్లో గ్రామ దేవతలకు మహిళలు బోనాలతో ప్రత్యేక నైవేధ్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రాజేశ్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, రాఘువేందర్‌రెడ్డి, వెంకటయ్య, సత్యనారాయణ, వెంకటయ్య, శ్రీనివాస్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 24) : మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్దపీఠ వేస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి 15 వార్డు గణేష్ నగర్ కాలనీలో మున్సిపాలిటీ సాధారణ నిధులు దాదాపు రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులను కమిషనర్ వేమన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ అబ్బవతి సరితస్వామిలతో కలసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో కనీస సుదపాయాలు రోడ్డు, డ్రైనేజీ, తాగునీరు సదుపాయాలు కల్పించడానికి కౌన్సిల్ పెద్ద పీఠవేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలే పరిష్కారంగా కౌన్సిల్ సభ్యులు పనిచేస్తున్నారని, ప్రజలు ఏ సమస్యలు ఉన్న కౌన్సిల్ దృష్టికి తీసుకరావాలని కోరారు. దశల వారిగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నిబంధనల మేరకు కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పరమేష్, బాలయ్య, శ్రీకాంత్, త్రినాధ్, సంజీవరెడ్డి, యాదగిరి, సింహాద్రి, శ్రీనాధ్, నరేందర్ రెడ్డి, మీసాల సురేష్, రామారావు, అబ్బవతి బాలరాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, వర్క్ ఇన్స్‌పెక్టర్ రంగా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ కమిటీ తీర్మాణం మేరకు షాపుల తొలిగింపు

- ఇందిరి ప్రియదర్శినిపై కేసు సరికాదు
- అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు



సమావేశంలో అసోసియేషన్ సభ్యులతో కలసి మాట్లాడుతున్న బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 24) : సంస్కృతి టౌన్‌షిప్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ తీర్మాణం ప్రకారమే సీజ్ చేసిన షాపులను తీసివేయడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ కార్యలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో అసోసియేషన్ సభ్యులతో కలసి మాట్లాడుతూ టౌన్‌షిప్‌లోని ఏ27 బ్లాక్‌లో 2,3,4 నంబర్ షాపులు 43 లక్షల అద్దె బకాయిలతో సీజ్ చేయగా మూడు సంవత్సరాలుగా మూతపడి ఉన్న వాటిని అసోసియేషన్ కమిటీ తీర్మాణం మేరకు అసోసియేషన్ కార్యదర్శి ఇందిర ప్రియదర్శిని పర్యవేక్షణలో షాపులను తొలిగించడం జరిగిందని గుర్తు చేశారు. దీనిపై 4వ షాపు యజమానురాలు హైమవతి పోచారం పోలీసు స్టేషన్‌లో వ్యక్తిగతంగా ఇందిర ప్రియదర్శినిపై పిర్యాదు చేయడం, నోటీసులు సహితం వ్యక్తిగతంగా ఇందిర ప్రియదర్శినికి పంపిచడం సరికాదని అన్నారు. షాపుల పై పూర్తి అధికారాలు అసోసియేషన్ కలిగి ఉందని, ఇందిర ప్రియదర్శినిని బాధ్యురాలను చేసి కేసు నామోదు చేయడం సరికాదని, పోలీసులు వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని చట్టపరంగా న్యాయ విచారణ చేసి ఇందిర ప్రియదర్శిని పై పెట్టిన కేసును కొట్టివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి ఇందిర ప్రియదర్శిని, కోశాధికారి భగవన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విధులక్కడ..వేతనంమిక్కడ

- రిపోర్ట్ చేశారు.. డిప్యూటేషన్‌పై వెళ్లారు
- గంగ్యాడ పాఠశాలలో జీతం...ఎస్సిఈఆర్టీలో విధులు
- **81** మంది విద్యార్థులకు ఆంగ్ల విద్య అందని ద్రాక్షే
- ఇంగ్లీష్ టీచర్ ని తిరిగి రిపోర్ట్ చేసిన పాఠశాలకే తీసుకురావాలి
- విద్యాశాఖ అధికారులను కోరుతున్న పాఠశాల చైర్మన్..కమిటీ సభ్యులు..తల్లిదండ్రులు
- నవాబ్ పేట్ మండలం గంగ్యాడ గ్రామ పాఠశాలలో ఈ పరిస్థితి



గంగ్యాడ పాఠశాల

నవాబుపేట్,మేజర్‌న్యూస్(జూలై24)ఃప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేయడానికి ఆంగ్ల మధ్యమాన్ని తీసుకువచ్చినా కూడా ఆంగ్లం బోధించే టీచర్ లేక 81 మంది విద్యార్థులు నష్టపోతున్నారు.ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా జూన్ 24వ తేదీన వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గంగ్యాడ గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా రిపోర్ట్ చేశారు.పాఠశాలల్లో రిపోర్ట్ చేసిన వెంటనే తిరిగి ఆ ఉపాధ్యాయురాలు ఎస్సిఈఆర్టీ కార్యాలయానికి డిప్యూటేషన్ పై వెళ్లారు.దీనితో ఇంగ్లీష్ బోధించే టీచర్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.పాఠశాలలో అని సబ్జెక్ట్స్ చెప్పే టీచర్లు ఉన్నారని పై స్థాయి అధికారులు చెబుతున్నా కూడా పాఠశాలలో మాత్రం ఇంగ్లీష్ టీచర్ కొరత కనబడుతుంది. ప్రస్తుత కాలానుగుణంగా బయటకు వెళ్తే ఇంగ్లీష్ మాట్లాడడం చదవడం అనేది ఒక్క ప్రాంతీయ భాషగా మారిపోయింది.కానీ పాఠశాల నుంచే ఇంగ్లీష్ నేర్చుకోవడం మొదలు పెడతారు విద్యార్థులు.అలాంటి పాఠశాలలో చదువుతున్న 81 మంది విద్యార్థులు ఆంగ్లం బోధించే టీచర్ లేకపోతే వారికీ రాబోయే రోజుల్లో ఇంకెలా ఇంగ్లీష్ వస్తుంది. ఇంకేం రాయగలరు ఏం చదవగలరు అని విమర్శలు వస్తున్నాయి.

గంగ్యాడ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ బోధించే బోధించే ఉపాధ్యాయురాలు పాఠశాలలో జీతం ఇక్కడ తీసుకుంటూ మరోచోట విధులు నిర్వహిస్తున్నారని పాఠశాల చైర్మన్ అన్నారు. పాఠశాలలో చదువుతున్న 81 మంది విద్యార్థులకు ఆంగ్లం బోధించే టీచర్ లేకపోతే ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం చదువులు తెచ్చింది కానీ ఇంగ్లీష్ బోధించే టీచర్లను మాత్రం డిప్యూటేషన్లపై పంపితే పాఠశాలలో చదివి ఎట్లా సాగుతుందని విద్యార్థుల భవిష్యత్తు ఏమీ కావాలని చైర్మన్ కమిటీ,సభ్యులు, తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. ఎస్సిఈఆర్టీ డైరెక్టర్ అనుమతితోనే అక్కడ పనిచేస్తూ గంగ్యాడ పాఠశాలలో జీతం తీసుకుంటున్నట్లు విద్యాశాఖ జిల్లా స్థాయి అధికారులు చెప్పుకొస్తున్నారని వారన్నారు. ఇకనైనా మా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డిప్యూటేషన్ పై వెళ్లిన టీచర్ను తిరిగి పాఠశాలకు పంపి ఇంగ్లీష్ బోధన చేసే విధంగా వికారాబాద్ విద్యాశాఖ అధికారి చొరవ చూపాలని పాఠశాల చైర్మన్, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ధరణి సమస్యలను వెను వెంటనే క్లియర్ చేయండి

- రైతులు ఇబ్బందులు పడొద్దు
- ఆర్డీవో శ్రీనివాస్ రావు వెల్లడి



సమిక్ష సమావేశం జరుపుతున్న ఆర్డీవో

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 24)ః ధరణి సమస్యలతో పాటు ఇతర సమస్యలను వెను వెంటనే క్లియర్ చేయాలి అని తాండూరు ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం లో బుదవారం తాండూరు డివిజన్ స్థాయి తహశీల్దార్ లతో సమిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... ధరణి పైల్స్ ను క్లియర్ చేస్తూ వెంటనే రిపోర్ట్ లు ఇవ్వాలి అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాలు జోరుగా పడుతున్నందున ప్రతి శాఖ అధికారులు సిబ్బంది జాగ్రత్తగా ఉంటూ తక్షణ సహాయచర్యలు చేపట్టాలి అని ఆయన అన్నారు. ఈ సమిక్ష సమావేశంలో తాండూరు, బషీరాబాద్, దౌలతబాద్, కొడంగల్, యలాల, దుద్యల్, మండలాలకు చెందిన తహశీల్దార్‌లు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రజవ్యతిరేక బడ్జెట్

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప



యు. బుగ్గప్ప

యాలాల మేజర్ న్యూస్ (జూలై 24)ః కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజవ్యతికేకంగా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు..ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు,గ్రామీణ పేదలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. ఈ బడ్జెట్ దేశీయా, విదేశీ పెట్టుబడి దారులకు అనుకూలంగా ఉందని, దేశంలో ఉన్న పేదప్రజలకు సంతృప్తి పరిచేవిదంగా లేద్దన్నారుగ్రామీణ ప్రాంతాలల్లో రోజురోజుకు పేద,చిన్న, సన్నకారు రైతులు ఆత్మహత్య లు పెరుగుతున్న కేంద్రం ప్రభుత్వం ఏమి పట్టనట్టుగా ఈ బడ్జెట్ మొండి చేయి చూపింది అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు అత్యధికంగా గ్రామీణ ఉపాధి హామీలో పని చేయడం జరుగుతుంది. పేదప్రజ కొనుగోలు శక్తి పెరిగేందుకు వీలున్న ఈ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో అతి తక్కువ బడ్జెట్ కేటాహించడం పేద ప్రజల నడ్డి విరిచే ప్రయత్నం అన్నారు. ఈ పథకానికి గతం కేటాయించిన విదంగానే ఈ బడ్జెట్ లో మళ్ళీ 86వేల కోట్లు మాత్రమే ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ పథకానికి 2లక్ష ల కోట్లు కేటాయించవలసిన అవసరం ఉందని అన్నారు. ఉపాధి కూలీల వేతనల పెంపు మరియు వ్యవసాయ కార్మికుల వేతనాల పెంపు వంటి అంశాలు బడ్జెట్ లో లేకపోవడం సిగ్గచేటు అని అన్నారు. రాబోయే కాలంలో వ్యవసాయ కార్మికులు, కార్మికులు,గ్రామీణ పేదలు ఐక్యంగా ఉద్యమించవలచి అవసరం ఉందని పిలుపు నిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్



మొక్కలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 24)ః పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూపాటుపడాలని బోడుప్పల్ కార్పొరేషన్ ఒకటోవ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థను హరితవనంగా మార్చేందుకు మొక్కలు నాటుదామని పిలు పునిచ్చారు. నగర పౌరులందరూ విధిగా మొక్కలు నాటాలని, ప్రాణవాయువుతోనే జీవకోటి ఆధారపడి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మెరుగైన విద్యార్థులకు బహుమతులు

● కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ యూఎస్ఏ ఆధ్వర్యంలో




శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 24) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న మెరుగైన విద్యార్థులకు కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ యూఎస్ఏ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. బుధవారం తుంకుంట మున్సిపాలిటీ పరిధి దేవరయంజాల్ ప్రభుత్వ పాఠశాల యందు కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ యూఎస్ఏ ఆధ్వర్యంలో డాక్టర్ వినోద్ కుకునూర్, డాక్టర్ కవిత కుక్కునూరు వారి కీర్తిశేషులు బ్రహ్మశ్రీ కుక్కునూరు, కాళిదాస్ స్మారకార్థం కావడంతో వారు మెరుగైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు మాట్లాడుతూ మార్చ్ 2024 ఎస్ఎస్సి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి, ద్వితీయ, తృతీయ స్థానములలో నిలచిన తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు మొదటి బహుమతి రూ. 20వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రూ. 10 వేల రూపాయలు, తృతీయ బహుమతి రూపాయలు నగదు పురస్కారము తో పాటు ప్రశంసా పత్రము, మెమెంటో ఇచ్చి విద్యార్థులను అభినందనలు తెలియపరచామన్నారు. పాఠశాల విద్యార్థుల పురోభివృద్ధికి పాటుపడుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడుతూ విద్యార్థులకు వారు చదువులలో ప్రోత్సాహాన్ని అందిస్తూ ఉంటానని చక్కటి ప్రతిభను కనబరిచి తనలాగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు బాగా కష్టపడి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేరును నిలబెట్టాలని దేశంలో ఉన్నత స్థాయిలో ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. వినోద్ కుక్కునూరు ఈ పాఠశాలలో 9వ తరగతి వరకు చదివి విదేశాలలో ఉన్నత స్థాయిలో స్థిరపడిన పూర్వ విద్యార్థిగా తనను తాను విద్యార్థులకు పరిచయము చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బాలేష , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మీనా, వినోద్ కుక్కునూరు, సోదరులు అశోక్ కుకునూరు, వారి సోదరి రమాదేవి కుక్కునూరు, వారి సహచరులు డాక్టర్ శాంతి, కృష్ణ, ఆచార్య, ఫౌండేషన్ నిర్వాహకులు ఫయాజ్, స్థానిక ప్రజాప్రతినిధులైన నర్సింగ్ రావు కౌన్సిలర్, మహిపాల్ రెడ్డి, సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మేడ్చల్ జిల్లాలో భారీగా నిషేధిత మెడికల్ డ్రగ్స్ పట్టి వేత

● టాస్క్ ఫోర్స్, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాడులు

● సుమారు రూ.6 కోట్ల సరుకు సీజ్



శామిర్ పేట,మేజర్ న్యూస్(జులై,24):మేడ్చల్ జిల్లాలో మూడు చింతపల్లి మండలంలో భారీగా నిషేధిత మెడికల్ డ్రగ్స్ మాఫియా గుట్టు రట్టైంది.రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియాను అంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ మేరకు డ్రగ్స్ అమ్ముతూ రెడ్ హ్యాండెడ్‌గా ఎవరు పట్టుబడ్డా.. తీసుకున్న వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలంటూ ఇప్పటికే క్లియర్‌గా పోలీసు శాఖకు ఆదేశాలు అందాయి. ఈ మేరకు రాష్ట్రంలోని టాస్క్‌ఫోర్స్, ఎస్వోటీ, నార్కోటిక్ బ్యూరో పోలీసులు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లు, పబ్బులు, క్లబ్‌లు, గొడౌండ్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకుని ఎక్కడికక్కడ కేసు నమోదు చేస్తూ ముందుకు వెళ్తున్నారు.

ఈ విధంగానే మంగళవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ఎస్‌వోటీ పోలీసులు భారీ ఎత్తున డ్రగ్స్ సీజ్ చేశారు.మూడు చింతలపల్లి మండల పరిధిలోని పోతారం చౌరస్తాలో ఓ అద్దె ఇంట్లో ఆస్ ప్రో బయో (లైసెన్స్ కాలపరిమితి ముగిసింది) డ్రగ్స్ నిల్వ ఉంచాలనే సమాచారం మేరకు ఆ గోడాన్‌పై టాస్క్‌ఫోర్స్, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు మెరుపు దాడి చేశారు. అక్కడ అక్రమంగా నిలువ ఉంచిన 60 రకాల రూ.96 లక్షల విలువ చేసే డ్రగ్స్‌ను వారు గుర్తించారు. దాడుల్లో డిప్రెషన్ కంట్రోల్, యూరిన్ కంట్రోల్‌తో పాటు పలు రకాలకు తయారు చేసే మెడిసిన్‌లను కొరియా ద్వారా ఇతర రాష్ట్రాలకు సప్లై చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. ఓపెన్ మార్కెట్‌లో ఆ డ్రగ్స్ విలువ సుమారు రూ.6 కోట్లు అంచనా వేస్తున్నారు. డ్రగ్స్ నిలువ చేసిన ప్రాంతం గోడాన్ ఆస్పిన్ బయో ఫార్మాకు చెందినదిగా పేర్కొన్నారు. కాదారి సతీష్‌రెడ్డి పేరుతో ఆ గోడాన్‌గా ఉన్నట్లుగా పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. కాగా, అతడిపై గతంలో పలు కేసులు నమోదైనట్లుగా అధికారులు తెలిపారు.

# అలియాబాద్ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో భారీ చోరీ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 24) : అలియాబాద్ రత్నాలయం శ్రీ వెంకటేశ్వర గుడిలో దొంగలు దొంగతనాలు చేశారని శామీర్‌పేట పోలీసులు తెలిపారు. బుధవారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అలియాబాద్ చౌరస్తా వద్ద రత్నాలయం గుడిలోకి వెనక ఉన్న డోర్లు, ఇనుప డోరును విరగొట్టి గుడిలోకి ప్రవేశించి బంగారు ఆభరణాలు, వెండి, పంచలోహ ఆభరణాలు దొంగలించారని, బంగారు మంగళసూత్రం 06, సుమారు ఐదు తులాల వరకు ఉంటుందన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి మెడలోని లక్ష్మి అమ్మవారి లాకెట్ 4.5 తులాలు, సిల్వర్ ఖడ్గం ఒకటి దాదాపు మూడు కిలోలు, సిల్వర్ శతగోపం సుమారు ఒక కిలో, వెండి దండకం ఒకటి 700 గ్రాములు, సిల్వర్ యజ్ఞోపవితం 50 గ్రాములు, భోగ శ్రీనివాసమూర్తి వెండి విగ్రహం సుమారు 1. 551 కేజీలు, వెండి సత్యనారాయణ స్వామి విగ్రహం దాదాపు 3. 770 కేజీలు, వెండి కిరీటాలు 820 గ్రాములు, వెండి పగడాలు ఒకటి పాయింట్ ఎనిమిది కిలోలు, వెండి నాగ పడగ రెండు 600 గ్రాములు, పంచ లోహాలు, శ్రీదేవి, భూదేవి, శ్రీనివాస వస్తావా మూర్తి, పంచలోహ విగ్రహాలు నాలుగు రెండు ఫీట్స్ ఉంటాయని 55 కిలోలు ఉంటుందన్నారు. పంచలోహ సుదర్శన చక్రం ఒక ఫీట్ ఐదు కిలోలు, మొత్తం బంగారు ఆభరణాలు బరువు 100 గ్రాములు, పది తులాలు. మొత్తం వెండి ఆభరణాలు బరువు 13.5 కేజీలు, మొత్తం పంచలోహ విగ్రహాలు బరువు 60 కిలోలు. చోరీ చేశారని పోలీసులు తెలిపారు. క్రైమ్ నెంబర్ 488/2024 లో కేసు నమోదు చేసి వెంటనే క్లోజ్ టీం, డాగ్ స్క్వాడ్ ని పిలిచి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. తర్వాత ఎల్ అండ్ ఓ క్రైమ్స్ సిసిఎస్, ఎస్ఓటి ఆఫీసర్స్ తో 5 టీం లతో ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అదేవిధంగా సిసి కెమెరాలను పరిశీలించి జల్లెడ పడుతున్నామని వారిని అతి త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ

# సీఎం రిలీఫ్ ఫండ్‌లు పేదలకు వరం : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 24) : సీఎం రిలీఫ్ ఫండ్‌లు పేద ప్రజలకు వరమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బండ్లగూడకు చెందిన మద్దెల లావణ్యకు రూ.60 వేలు, నాగుల విక్రమ్‌కు రూ.25 వేలు, బైరాగిగూడకు చెందిన డి.రాజు రూ.27 వేలు మంజూరు కావడంతో బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్‌లు పేద ప్రజలకు వరమని అన్నారు. ప్రజలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్‌లు అందేలా చూస్తున్నామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటి పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్, నాయకులు పాపయ్య యాదవ్, గోకరి సురేష్‌గౌడ్, ఎం.నాగేష్‌గౌడ్, ఎన్.సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పందుల సంచారం

● ముందే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే కాలం

● నివారించాలని ప్రజల ఆందోళన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 24): అసలే వర్షాకాలం దీంతో పాటు సీజన్‌లో ప్రభలే సమయం దీనికి తోడు ప్రాథమిక కేంద్రంలో పందుల సంచారం. కందుకూరు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి పందులు సంచరిస్తున్నాయి. వర్షకాలంలో పరిసరాలు చిత్తడిచిత్తడి ఉంటుంది దానతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే దోమలు, ఈగల బెడదకు దారితీస్తుంది.ప్రతిరోజు ఆసుపత్రికి రోగులు వివిధ చికిత్సల నిమిత్తం వస్తుంటారు. పందులు సంచరిస్తుండడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఆసుపత్రి సిబ్బంది పందులకు రాకుండా వాచ్‌మెన్‌కు పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలని కోరుకుంటున్నారు. లేకపోతే ఆరోగ్య కేంద్రం కాసాత ఆనారోగ్య కేంద్రంగా మారుతుందని రోగులు ఆందోళన చెందుతున్నారు. పందులు ఆసుపత్రిలోకి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలను ఆదేశించారు.

# నర్సప్పగూడలో ఘనంగా పోచమ్మదేవత బోనాలు


బోనం కుండలతో అమ్మవారి ఆలయానికి వెళ్తున్న మహిళలు, భక్తులు

నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 24): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో బుధవారం గ్రామదేవతల ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ దేవత బోనాల కార్యక్రమాన్ని గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాలను పురస్కరించుకొని అమ్మవారి ఆలయాన్ని రంగు రంగుల విద్యుద్ధీపాలు, పచ్చటి తోరణాలతో గ్రామనాయకులు శోభాయమానంగా అలంకరించారు. ఈసందర్భంగా మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలతో నైవేద్యాన్ని తీసుకొని సాయంత్రం బ్యాండు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, మహిళల పూనకాల మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


బోనం కుండను ఎత్తుకొని ఆలయానికి వెళ్తూ ప్రత్యేక ఆకర్షణగా చిన్నారి

# లాడ్జిలో రాసలీలలు

● కాలేజ్ బ్యాగులతో టీనేజర్లు ● గుట్టు చప్పుడు కాకుండా 'గలీజ్' దందా ● కానరాని సీసీ కెమెరాలు ● కౌంటర్ వద్ద నో రికార్డ్ బుక్ ● డీటెయిల్స్ ఎంట్రీ లేకుండానే గదుల కేటాయింపు ● సమయాన్ని బట్టి కష్టమర్ల నుంచి డబ్బు వసూళ్లు ● గంటకు రూ.500 వరకు అద్దె ● నిబంధనలను పాటించని నిర్వాహకులు

కామా తురానం న భయం న లజ్జ అన్నట్లుగా... కొందరు బరితెగించేస్తున్నారు. కామక్రీడలకు నిలయాలుగా మారిన లాడ్జిల్లో రాసలీలలు సాగిస్తున్నారు. పూట గడవడం కోసం కొందరు కామ వాంఛలు తీర్చుకునేందుకు... మరికొందరు ప్రేమో.. వ్యామోహమో తెలియని అయోమయంలో ఇంకొందరు తప్పటడుగులు వేస్తున్నారు. బ్యాగులు వేసుకొని కాలేజీ తరగతి గదుల్లోకి వెళ్లాల్సిన టీనేజర్లు లాడ్జి మెట్లెక్కడం కలవరపెట్టే అంశంగా మారింది. మేడ్చల్ పట్టణంలోని బస్టాండ్ వద్ద గత కొన్ని రోజుల వరకు ఆర్.కే లాడ్జి కొనసాగింది. అనుమానస్పద వ్యక్తులకు, వ్యభిచారులకు, విటులకు, జూదరులకు, మైనర్లకు గదులను అద్దెకు ఇవ్వకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ గతంలో ఆర్.కే లాడ్జి మాత్రం ఎలాంటి నిబంధనలు పాటించ లేదనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గుట్టుచప్పుడు కాకుండా ఆర్.కే లాడ్జిలో కొనసాగిన గలీజ్ దందాపై పోలీసులు ఉక్కుపాదం మోపగా మేడ్చల్ పట్టణంలో ఉన్న మరిన్ని లాడ్జిలపై చర్యలు తీసుకోవాలని లాడ్జీల వద్ద నివాసముంటున్న కుటుంబాలు అభిప్రాయపడుతున్నారు.


గతంలో ఆర్కే లాడ్జి ముందు కొట్టుకుంటున్న మహిళలు, విటులు (ఫైల్ ఫోటో)

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 23) : మేడ్చల్ పట్టణంలో చేతి వేళ్ల సంఖ్యలో లాడ్జీలు కొనసాగుతున్నాయి. ఇందులో కొన్నింటిని లీజ్కు తీసుకొని నడిపిస్తున్నారు. మేడ్చల్ పట్టణ ప్రాంతాల్లోని బస్టాండ్లు, చౌరస్తాలు వంటి రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో లాడ్జిలు కొనసాగుతున్నాయి. గంట, రెండు గంటలు, 12 గంటలు, 24 గంటలు ఇలా ఒక్కో సమయానికి ఒక్కో రేటును కస్టమర్ల నుంచి తీసుకుంటున్నారు. సుమారుగా రూ.300 నుంచి రూ.1600 వరకు రేటును నిర్ణయించారు. చాలా చోట్ల లాడ్జి నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. కౌంటర్ వద్ద రికార్డ్ బుక్‌ను ఏర్పాటు చేసి ప్రతీ రోజు లాడ్జికి వచ్చిపోయే వ్యక్తుల పూర్తి వివరాలను నమోదు చేయాల్సి ఉండగా అది కొన్ని చోట్ల అమలు కావడం లేదని తెలుస్తుంది. అనుమానస్పద వ్యక్తులకు వ్యభిచారులకు, విటులకు, జూదరులకు, మైనర్లకు గదులను అద్దెకు ఇవ్వకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ కొన్ని లాడ్జిలు పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గదుల్లో మినహా మిగితా చోట్ల సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాల్సి ఉండగా కొన్ని చోట్ల పని చేయడం లేదు. అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించే విధంగా లాడ్జిలు వ్యవహరించకూడదనే ఆంక్షలు ఉన్నా అమలుకు నోచుకోవడం లేదు.

**లాడ్జిల్లోకి టీనేజర్లు...:**

కళాశాలలకు వెళ్లాల్సిన టీనేజ్ అమ్మాయిలు, అబ్బాయిలు ప్రేమో వ్యామోహమో తెలియని పరిస్థితుల్లో లాడ్జి మెట్లెక్కుతున్నారు. ఒకప్పుడు పర్యాటక ప్రాంతాలు, పార్కులు, ఆలయాలు, బేకరీలు, సినిమా థియేటర్లలో కనిపించిన యువ జంటలు హద్దులు దాటి లాడ్జిల వైపు అడుగులేస్తున్నారు. కాలేజ్ కు వెళు తున్నామని ఇంట్లో చెప్పి ప్రేమికులు గలీజ్ పనులకు తెగబడుతున్నారు. పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిన కొందరు ఇంటర్, డిగ్రీ, బీటెక్ విద్యార్థులు లాడ్జి గదుల్లో కామ క్రీడల్లో మునిగితేలుతూ తల్లిదండ్రుల ఆశలకు సమాధి కడుతున్నారు. సుమారు 16 నుంచి 20 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న కొందరు విద్యార్థినిలు ప్రేమ పేరుతో లాడ్జి గదుల్లోకి దూరుతున్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనం చేసే ఇలాంటి విష సంస్కృతిని ఆదిలోనే అరికట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, పోలీసులపై ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**గుట్టుచప్పుడు కాకుండా గలీజ్ దందా...:**

మేడ్చల్ పట్టణంలో గత వారం రోజుల వరకు ఉన్న ఆర్.కే లాడ్జిలో గుట్టుచప్పుడు కాకుండా గలీజ్ దందా కొనసాగింది. ధనార్జనే ధ్యేయంగా కొందరు నిబంధనలు పాటించకుండా వ్యాపారులు కొనసాగిస్తున్నారు. పూట గడవడం కోసం కొందరు మహిళలు పక్క గ్రామాలు, మండలాలు, జిల్లాల నుంచి పట్టణాలకు చేరుకొని వ్యభిచారానికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. వ్యభిచార వృత్తిని కొనసాగించే వారు కొందరైతే, అడ్డ మీదకు కూలీకి వచ్చి పని దొరక్క పోవడంతో కుటుంబాన్ని పోషించుకునేందుకు ఇంకొందరు పాడు పని వైపు మొగ్గు చూపుతున్నారు. వీరి నిస్సహాయతను కొందరు లాడ్జి నిర్వాహకులకు వ్యాపారంగా మల్చుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. విటుల నుంచి గంటకు రూ.300 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. నిబందనలను తుంగలో తొక్కుతూ పరిసర ప్రాంత ప్రజలకు ఇబ్బందికరంగా మారిన లడ్జీలపై పోలీసులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు డిమాండ్ చేస్తున్నారు.





**లాడ్జిల్లో పాటించాల్సిన కనీస నిబంధనలు :**

- సాధారణంగా ఎవరైనా లాడ్జిలో చేరేముందు వారి ఆధార్, ఇతర గుర్తింపు కార్డుల ద్వారా వివరాలను, ఫోన్ నెంబర్లను నమోదు చేసుకోవాలి.
- అవసరమైతే గుర్తింపు కార్డు జిరాక్స్ తీసుకోవాలి. ఇందుకోసం తప్పకుండా రికార్డ్ బుక్కు పాటించాలి.
- లాడ్జి గదుల్లో తప్ప మిగితా చోట్ల కౌంటర్ వద్ద, వెలుపలి ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.
- అనుమానాస్పద, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు, ఉగ్రవాదులకు గదులను అద్దెకు ఇవ్వకూడదు.
- వ్యభిచారులు, విటులు, అక్రమ సంబంధికులకు ఎట్టి పరిస్థితిలోనూ గదులను ఇవ్వకూడదు.
- చుట్టు పక్కల నివాసం ఉండే ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్వహణ చేపట్టాలి.

# దోమలో ఘనంగా పోచమ్మ బోనాలు



దోమ, మేజర్‌న్యూస్ (జులై 24): దోమ మండల కేంద్రంలో పోచమ్మ బోనాలు బుదవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండి అమ్మవారికి ప్రజలు భక్తి శ్రద్ధలతో నైవేద్యాలు సమర్పించి సాయంత్రం పెద్దయెత్తున బోనాలతో అమ్మవారికి ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ నిర్మాణ దాత ఎన్ ఆర్ ఐ మాలి నిరంజన్ రెడ్డి దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 24): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 3.0 బడ్జెట్ ప్రవేశ పెట్టామన్నారని, తెలంగాణకు ప్రవేశపెట్టింది 0.0 బడ్జెట్ అని కాంగ్రెస్ నాయకుడు బాల్ రాజ్ విమర్శించారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు బీహార్, ఏపీ లకు బడ్జెట్లో భారీగా నిధులు ఇచ్చి తెలంగాణకు మొండి చేయి చూపించి అన్యాయం చేశారని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లలో విభజన హామీలు పూర్తి చేయలేదని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా కల్పించలేదన్నారు. బడ్జెట్ లో ఎత్తిపోతల పథకానికి నిధులు ఇవ్వకపోవడం దారుణం అన్నారు.

# మైనారిటి నిరుపేద మహిళ ఇంటిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

సైఫా బాద్/మేజర్ న్యూస్ : ఇంట్లో లేని సమయంలో తెలిసిన వ్యక్తులు తమ ఇల్లును కూల్చి చేశారని తగిన సాక్షాదారాలతో స్థానిక పోలీసులకు పిర్యాదు చేస్తే అక్కడి పోలీసులు తనపైనే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారాని మైనారిటి నిరుపేద గృహిణి శభానాబేగం ఆరోపించారు. హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆమె పిల్లలతో కలిసి మాట్లాడుతూ.. సంఘారెడ్డి జిల్లా, సదశివపేట, మునిపల్లె, బోడపల్లి గ్రామంలోని తన ఇంటిని తాము లేని సమయంలో స్థానికులు అయిన ఓటి ఈరన్న, ఓటి సంఘన్న, శ్రీనివాస్, రామకృష్ణ నలుగు రూ తమ ఇంటిని కూల్చి వేయడమే కాకుండా ఆక్రమించారాని, ఇదే విషయం అయి స్థానిక పోలీసులకు పిర్యాదు చేయగా తిరిగి తనపైనే కేసు వేసి జైల్లో వేస్తామని భేడిటించారని శభానా భేగం ఆరోపించారు. గ్రామంలో పెద్దమనుష లు సమక్షంలో వారిని నీలాదీయగా తిరిగి నాపై, పిల్లల పైన దాడికి దిగారాని దుఃఖ పర్యంతమ య్యారు.ఇదే విషయంలో స్థానిక సిపిఐ పార్టీ తన కుటుంబానికి అండగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు.తనకు, కుటుంబసనికి వారినుండి ప్రాణ హాని ఉన్నందున ప్రభుత్వం రక్షణ కల్పించి న్యాయం చేయాలనీ ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని తన ఇల్లు తిరిగి నిర్మించి, దొషులను కఠినం గా శిక్షించి తమకు న్యాయం చేయాలనీ శాభానా భేగం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# సాధన స్రవంతి -ఆవిష్కరణ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గరికపాటి ప్రభాకర్ రచించిన సాధన స్రవంతి సంపుటిలు సంగీతాన్ని సులభతరంగా నేర్చుకోవచ్చున్న అవగాహన కలుగుతుందని ప్రఖ్యాత సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ప్రశంసించారు శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై ఏస్.ఏస్.మ్యూజిక్ అకాడమీ నిర్వహణ లో ప్రభాకర్ రచించిన సాధన స్రవంతి రెండు భాగాలు ఆవిష్కరణ సభ జరిగింది ముఖ్య అతిథిగా జొన్నవిత్తుల సంపుటి ల ను ఆవిష్కరించి మాట్లాడారు గతం లో శాస్త్రీయ సంగీతం గురించి ఎన్ని గ్రంధాలు వున్నప్పటికీ ప్రభాకర్ రచించిన సాధన స్రవంతి ఈ కాలానికి అనుగుణంగా నేటి సంగీత ప్రియులకు ప్రీతి కరం గా వుందని అన్నారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ ఈ సంపుటిలను ప్రాచుర్యం లోకి తేవాలని అయన సూచించారు. ప్రభాకర్ రాబోయే తరాలు కు శాస్త్రీయ సంగీత అవగాహన కోసం రాసిన సంపుటులు అయన దార్శనికత కు నిదర్శనం అన్నారు. మృదంగం వాయిద్య నిపుణులు రామ చంద్ర శర్మ మాట్లాడుతూ ప్రభాకర్ సినిమా సంగీతం లోకి వెళ్లకుండా శాస్త్రీయ సంగీత ప్రచారం చేస్తున్నారనీ కొనియాడారు. ప్రభాకర్ స్వాగతం పలుకుతూ ప్రాథమిక దశ లో గురువులు వొక్క రాగాన్ని నేర్పుతున్నారు అని అదే శిష్యులు కొనసాగిస్తే ఇతర రాగాల పై అవగాహన లోపిస్తుందన్నారు.వారి కోసం సాధన స్రవంతి వెలువరించాననీ తెలిపారు. చిత్ర కారిణి నీలిమ సభలో పాల్గొన్నారు.తొలుత రాగా లయ,స్వరాలయ సంస్థలకు చెందిన విద్యార్థులు శాస్త్రీయ సంగీత ఆలాపన హృద్యం గా సాగింది

# ఘనంగా దర్గా చిన్న గౌడ్ జన్మదిన వేడుకలు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :దర్గా చిన్న గౌడ్ జన్మదినం సందర్భంగా పల్లెల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , విజయ్ శ్రీనివాస్ గౌడ్ ,రామరాజు లు బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మహిళాలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి డివిజన్ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకులు ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ మహిళల చూపు కాంగ్రెస్ వైపు అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన చూసి ఆకర్షితులై చాలా మంది బీఆర్ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. మహిళలు పెద్ద ఎత్తున చేరడం సంతోషంగా ఉంది, కాంగ్రెస్ పార్టీ లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయలని, ఒక వారధిగా పని చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం అని, కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని అన్నారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కూకట్ పల్లి డివిజన్ అభివృద్ధి కి అందరం కలిసి సమిష్టి కృషి చేయాలని సూచించారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని అన్నారు. కూకట్ పల్లి డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మహిళ నాయకులు శ్రావణి రెడ్డి, శ్రీజ్యోతి, పుష్ప ,కుమారి, ఇంద్ర, పద్మ, నాగ లక్ష్మి, సావిత్రి , రామ లక్ష్మి , లక్ష్మి, పద్మ , కరుణ శ్రీ, శోభా, భూలక్ష్మి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం ఇష్టారాజ్యం

-పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాల దందా -ఇష్టారీతిన ఫీజుల వసూళ్లు -బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుంటున్న వైనం -విద్యాహక్కు చట్టానికి తూట్లు -పట్టించుకోని విద్యాశాఖ అధికారులు -సిల్వర్ డేల్ స్కూల్‌పై విద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 24) ：సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది. పాఠశాల పేరుతో స్వంతంగా ముద్రించిన పాఠ్య, నోటు పుస్తకాలు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్, అంతారం సమీపంలోని చిట్టెంపల్లి గేట్ దగ్గర ఉన్న సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఒకే యాజమాన్యానికి చెందిన స్కూల్‌లో పుస్తకాల దందా యథేశ్చగా నడిపిస్తున్నారు. వ్యాపార దొరణితో స్కూల్ యాజమాన్యం వ్యవహారిస్తుండడంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారింది. ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువులకే ఖర్చువుతుండడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఆ స్కూల్‌లో చదివించాలంటేనే తల్లిదండ్రులు జంకుతున్నారు. విద్యాను వ్యాపారంగా మార్చిన సిల్వర్ డేల్ స్కూల్‌లో ఇష్టారీతిన ఫీజులు వసూల్ చేస్తున్నారని పలువురి తల్లిదండ్రులు చెప్పకానే చెప్పుతున్నారు. తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్‌ల్లో చదివించాలనే తల్లిదండ్రుల అకాంక్షను సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం తమకు అనుకూలంగా మార్చుకుంటుంది. ప్రతి సంవత్సరం పాఠశాలలు మారిస్తే పిల్లలకు ఇబ్బంది అవుతుందనే ఉద్దేశ్యంతో మార్చకుండా ఒకే దగ్గర విద్యనభ్యసిస్తే బాగుంటుందనే తల్లిదండ్రుల నమ్మకాన్ని సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం అవకాశంగా మాలుచుకుందని పలువురు ఆరోపిస్తున్నారు. స్కూల్ ఫీజులకు తోడు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, బస్సు పీజులంటూ వసూల్ చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులకు సరిపోను బస్సులు కొనుగోలు చేయకుండా అరకోర బస్సులతో పరిమితికి మించిన విద్యార్థులను ఎక్కించుకుని పసి ప్రాణాలు విలవిలాడేలా చేస్తున్నారు. ఒకే బస్సు రెండు రౌండ్లు తిప్పుతున్నారు. మొదటి రౌండ్‌లో పిల్లలను ఎక్కించుకుని చిట్టెంపల్లి గేట్ దగ్గర స్కూల్ వద్ద విద్యార్థులను దింపి తిరిగి మరికొన్ని గ్రామాలకు బస్సు వెళ్లి కొంతమంది విద్యార్థులకు ఎక్కించుకుని స్కూల్‌లో దింపుతున్నారు. పరిమితికి మించిన విద్యార్థులను ఎక్కించుకుని చేవెళ్ల స్కూల్‌కు తీసుకెళ్తుంది.

పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల విక్రయాలు

ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు, నోటుపుస్తకాలు అమ్మవద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్న ఆ నిబంధనలను తుంగలో తొక్కి విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా సిల్వర్‌డేల్ స్కూల్ యాజమాన్యం యథేశ్చగా పాఠశాల పేరుతోనే స్వంతంగా ముద్రిచింన పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, బెల్ట్‌లను తమకు తోచిన ధరకు ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. స్కూల్‌లో అడ్మిషన్ పొందగానే యథేశ్చగా పాఠశాలలోనే పుస్తకాలు కొనాలని రూల్స్ పెడుతున్నారు. హోల్‌సెల్ రేట్ల కంటే తక్కువగా వచ్చే విధంగా పాఠశాల పేరుతో స్వంతంగా ముద్రించిన పుస్తకాలను ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ రేట్లకు వేల రూపాయాలకు విక్రయిస్తున్నారు. వీటిని అవసరానికి మించి కొనుగోలు చేయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థికభారం, విద్యార్థులపై పుస్తకాల భారం మోపుతున్నారు. ఆ స్కూల్‌లో చదివే పిల్లలు తమ పాఠశాలలోనే పుస్తకాలు కొనాలని సూచించడంతో తల్లిదండ్రులు చేసేదేమిలేక అడిగినంత డబ్బులు చెల్లించి తీసుకోవాల్సి పరిస్థితి వస్తుంది. చేవెళ్ల మండల కేంద్రంలోని పాఠశాలకు సమీపంలో అద్దె గదిని తీసుకుని యూనిఫాంలను కూడా విక్రయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ప్రతియేటా ఇదే తంతు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టనట్లుగా వ్యవహారిస్తున్నారు. విద్యార్థి సంఘాలు ఆందోళన చేసిన సందర్భాల్లో నామామాత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇవన్ని శరమాములే అన్నచందంగా ఆ స్కూల్ యాజమాన్యం దందా సాగిస్తుంది.

పాఠశాలలో మౌలిక వసతులు కరువు

చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామ సమీపంలో చిట్టెంపల్లి గేట్ వద్ద ఉన్న సిల్వల్ డేల్ స్కూల్‌లో కనీస వసతులు కరువయ్యాయి. ప్రైవేట్ పాఠశాలలో కనీస వసతులైన తాగునీరు మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా లేకపోవడం సిగ్గుచేటు. ఫీజుల వసూళ్లపై ఉన్న శ్రద్ద వసతుల కల్పనపై చూపించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆసహానం వ్యక్తం చేశారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఇరుకైన అద్దెభవనంలో స్కూల్ నడిపిస్తున్నారు. క్రీడాప్రాంగణం, స్టేజీ వంటివి లేవు. ఉదయం ప్రార్థనలు చేసే పరిస్థితి కూడా పాఠశాలలో కనిపించడం లేదు.




పాఠశాల ప్రాంగణంలో ఎర్రమట్టి పోయడంతో బురదమాయంగా మారి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆడుకునేందుకు ఆటస్థలం లేక విద్యార్థులు క్రీడలు, శారీరక వ్యాయమానికి దూరమవుతున్నారు. వర్షం వస్తే చాలు తరగతి గదిలోకి వర్షపు నీరు వచ్చి చేరుతుంది. విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ఆ స్కూళ్లను పట్టించుకునేవారే కరువయ్యారు. ఇప్పటికైన విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫీజులు భరించలేక స్కూల్ మార్చాం： కుమార్ కౌకుంట్ల

ప్రతి సంవత్సరం పిల్లలను పాఠశాల నుంచి మారిస్తే ఇబ్బంది అవుతుంది. మార్చకుండా ఒకే దగ్గర విద్యను అభ్యసిస్తే బాగుంటుందనే విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని సిల్వల్ డేల్ స్కూల్ యాజమాన్యం అవకాశంగా మాలుచుకుని గత సంవత్సరం నుంచి అధిక ఫీజులు పెంచింది. అయిన ఏం చేస్తామని పిల్లలను గత రెండేళ్ల నుంచి చిట్టెంపల్లి గేట్ దగ్గర ఉన్న స్కూల్‌లో చదివిస్తున్నాం. ప్రతి ఏడాది వేలల్లో ఫీజులు పెంచుతున్నారు ఈ ఏడాది మరింత ఫీజులు పెంచడంతో ఆ స్కూల్ నుంచి పిల్లలను మార్చి చేవెళ్లలోని మరోక స్కూల్‌లో చేర్పించాం.

స్కూల్‌లోనే పుస్తకాలు కొనుగోలు చేయాలని డిమాండ్： ప్రవీణ్ అంతారం

సిల్వర్ డేల్‌స్కూల్‌లో చదివే పిల్లలు తప్పనిసరిగా తమ పాఠశాలలోనే పుస్తకాలను కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. చేసేదేమిలేక 1వ తరగతికి అడిగినంత రూ.3100 ఇచ్చి పుస్తకాలు కొనుగోలు చేశాను.



## చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

： రేణుకాదేవి విద్యాధికారి వికారాబాద్ జిల్లా

నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించే సిల్వర్ డేల్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ఆకస్మీక తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. నిబంధనలు పాటించని పాఠశాలలపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం.

**అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటాం：**
**సుశీందర్‌రావు విద్యాధికారి రంగారెడ్డి జిల్లా**

వసతులు లేని పాఠశాలలపై తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం. అధిక ఫీజులు వసూల్ చేసినట్లు తెలితే, ముద్రించిన పుస్తకాలను విక్రయించినట్లు రుజువైతే ఆ విద్యాసంస్థపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.



# కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 24): బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజు వేడుకలను బుధవారం మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ జడ్‌పిటిసి నివాసం వద్ద శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారిపక్కన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటిఆర్ చిత్రపటం ఎదుట కేక్ కట్‌చేసి పార్టీ శ్రేణులు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ జడ్‌పిటిసి ఉప్పల వెంకటేష్,, కడ్తాల్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, జడ్‌పి మాజీ కో- ఆప్షన్ సభ్యులు ముజఫర్ రెహ్మాన్, కడ్తాల్ మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జోగు వీరయ్య, మాజీ సర్పంచ్‌లు హరిచంద్‌నాయక్, శ్వేత భూనాథ్, లాల్‌కోట భారతమ్మ నర్సింహ్మా, సుంకరి భాగ్యమ్మ జంగయ్యగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్‌లు సేవ్యనాయక్, వెంకటేష్ , మార్కెట్‌కమిటి మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్‌లు రామకృష్ణ, శారద పాండు, స్థానిక నాయకులు గంప శీను, కొమ్ము శ్రీనివాస్ యాదవ్,మంగళపల్లి నర్సింహ్మా, రామచంద్రయ్య, రమేష్, రామకృష్ణ, పాండు, కొప్పు కృష్ణ , శ్రీను, జగన్, రాజు, అంజి, శ్రీకాంత్, రాజా, జైపాల్, కరుణాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జేబీఎస్ నుండి వచ్చే బస్సులు మహేశ్వరం వరకు పొడిగించాలి



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( జూలై 24): సికింద్రాబాద్ జేబీఎస్ నుండి తుక్కుగూడ మున్సిపాటి పరిధిలోని ప్యాబ్ సిటి వరకు నడిచే బస్సును మహేశ్వరం వరకు పొడిగించాలని మహేశ్వరం శివగంగ దేవాలయం చైర్మన్ అల్లె కుమార్ కోరారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం బుధవారం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహేశ్వరం నుండి సికింద్రాబాద్‌కు ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణం చేస్తుంటారని బస్సులను మహేశ్వరం వరకు పొడిగిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఒత్తుల నారాయణ, నడికుడి రాకేష్‌లు ఉన్నారు.

సూర్య

గురువారం
25 జూలై 2024

# మానవత్వం ఉన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

▶▶ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు ▶▶ ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణానికి నిర్వహణ కావాలి

▶▶ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 24): మానవత్వం ఉన్న మంచి మనిషి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని బడంగ్పేట్ మున్సిపల్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ చాంబర్లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మానవత్వంతో మేము అడిగిన సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ముందుకు వచ్చిన ఐటీ శాఖ మంత్రి కి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నామని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిలకు బాత్రూములు లేవు అని మేము మంత్రికి తెలియజేయగానే మంత్రి వెంటనే స్పందించి సంబంధిత మంత్రులకు అధికారులకు ఫోన్లు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు. నిర్మాణానికి నిర్వహణ ఉండాలని కోరారు. ఐటి శాఖ మంత్రి కి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి తన అభినందనలు తెలియజేస్తున్నారని విలేకరుల సమావేశంలో ఇబ్రహం శేఖర్ తెలిపారు. ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాన మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు కార్పొరేషన్ మేయర్ స్థానిక కార్పొరేటర్లు అధికారులు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి, బడంగ్పేట్ కార్పొరేషన్లు ఒకటే కాదు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల అన్నిటిని నిర్మాణం తో పాటు నిర్వాణ కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల గురించి శ్రద్ధ తీసుకున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసిన బడంగ్పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 24) :కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, కనీస వేతనాల సలహా మండలి రాష్ట్ర మాజీ చైర్మెన్ నారాయణ అన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన సందర్భంగా చేవెళ్ల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పార్టీ నేతలు పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు తినిపించుకున్నారు. స్థానిక స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగలి బాల్రాజ్, నాయకులు రామాగౌడ్, నరేందర్రెడ్డి, నరహరిరెడ్డి, ప్రభాకర్రెడ్డి, చందు, మల్లారెడ్డి, వంగ శ్రీధర్రెడ్డి, నర్సింలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

★లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ గీతాంజలి వారి ఆధ్వర్యంలో... ★శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి సౌజన్యంతో పరీక్షలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 24): లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ గీతాంజలి ఆధ్వర్యంలో శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ స్థానిక కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ తో పాటు గీతాంజలి లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ ఆధ్వర్యంలో పాష్ కాలనీ పేస్ 2 ఆర్సిఐ రోడ్డు లయన్స్ ట్రస్ట్ భవన్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి వారి ద్వారా నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈ కంటి వైద్య శిబిరంలో దీన దయాల్ నగర్ మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని కంటి పరీక్షలు చేయిం చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, ఫస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి, రీజన్ చైర్ పర్సన్ లయన్ ఏ. మహేందర్ రెడ్డి, లయన్ బి. హరిబాబు, జోనల్ చైర్పర్సన్ లయన్ పి బుచ్చయ్య, రీజనల్ సెక్రటరీ లయన్ ఎస్. భాస్కర్ రెడ్డి, గీతాంజలి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఏస్. ప్రభాకర్ రెడ్డి, లయన్ హరీష్ రెడ్డి, లయన్ వేణుమాధవ్, లయన్ తాళ్ల అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మంజుల, మహేశ్వరి, కంటి వైద్యులు డాక్టర్ అనిత, డాక్టర్ శిరీష, డాక్టర్ రాము, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



శంకర్పల్లి మేజర్ న్యూస్( జూలై 24) ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా చెప్పవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రామంతపర్ ఏడవ వార్డులో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డులో లోతట్టు ప్రాంతాలు, విద్యుత్ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు చెత్తను తప్పనిసరిగా చెత్త బండిలోనే వేయాలని సూచించారు. వర్షాకాలంలో నడిచిన విద్యుత్ స్తంభాలను ఎవరు ముట్టుకోవద్దని అన్నారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతంలో నివసించేవారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తాయని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు వ్యాపిచకుండా ఉంటాయని తెలిపారు. ప్రజలకు మున్సిపల్ అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అశోక్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆనంద్, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



శంకరపల్లి మేజర్ న్యూస్( జూలై 24) బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకు సంక్షేమ ,అభివృద్ధి పథకాలు అందించడంలో మాజీ మంత్రి కేటీఆర్ ఎంతో కృషి చేశారని పిఏసిఎస్ చైర్మన్ శశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున కేటీఆర్ జన్మదినం సందర్భంగా శంకరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ తోనే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రేవతి, అన్నపూర్ణ, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, మణిక్ రెడ్డి, యాదగిరి, ఉపేందర్ రెడ్డి, రాజేందర్, వెంకటేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

### కార్పొరేటర్ ఆసియాఖాజా



గండిపేట్, మేజర్న్యూస్ (జులై 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్లోని 14 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమని కార్పొరేటర్ ఆసియా ఖాజా అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని 14 వ వార్డు జేఎన్ఎన్యూఆర్ఎం పీరంచెరువులలో రూ.40 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ రజాక్, సయ్యద్ ఖాజా, ఎండీ జాఫర్, శ్రీనివాస్, చంద్రకళ, ప్రమీల, జేఎన్ఆర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జల్పల్లిలో ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 24):జల్ పల్లి మున్సిపాలిటీలో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు కౌన్సిలర్ షేక్ హమీద అఫ్జల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం 21వ వార్డ్ కౌన్సిలర్ షేక్ ఫమిద అఫ్జల్ వాదియే ముస్తఫా లోని ఉప్పర్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించి, బిస్కెట్లు,చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అల్లా దీవెనలు ఎప్పుడూ ఉండాలని ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్, సోషల్ మీడియా సయ్యద్ అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న మైసిగండి కార్యదర్శికి ఘనసత్కారం



కడ్తాల్, మేజర్న్యూస్ (జూలై 24): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామ కార్యదర్శిగా గత పదేండ్ల కాలంగా పనిచేసి బదిలీపై తలకొండపల్లి మండలానికి వెళ్తున్న సత్యంను బుధవారం కడ్తాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి పదేండ్ల కాలంగా గ్రామపంచాయతి ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామునాయక్, భోని, శంకర్, తులసీరాం, చిన్నా, మధు, గోపి, రాందాస్, బీచ్యానాయక్, శివ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్లాల్ నాయక్, మాజీ వార్డుభ్యులు తులసీరాంనాయక్ల ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న కార్యదర్శి సత్యంను పూలమాలలు, శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుభ్యులు యాదగిరి, నాయకులు వినోద్, చందర్, హిర, మధు, తులసిరామ్, పత్యా, బిచ్య తదితరులు పాల్గొన్నారు.